**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : జూలై 12, 2017.**

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

## ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని మున్సిపల్ కార్మికుల సమ్మెను విరమింపజేయాలి

మున్సిపల్ కార్మికుల ఉపాధి భద్రతకు గొడ్డలిపెట్టుగా ఉన్న 279 జీ.ఓను తక్షణమే రద్దుచేసి, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకొని, మున్సిపల్ కార్మికుల సమ్మెను విరమింపజేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను గత 18 నెలలుగా పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం మూలంగానే కార్మికులు సమ్మెబాట పట్టారు. రాష్ట్రంలోని అనేక మున్సిపాల్టీలు కార్మికులకు 3–4 నెలలు జీతాలు బకాయి పెడుతున్నాయి. గత 5 సంవత్సరాలుగా కార్మికులకు మాస్క్‌లు, గ్లౌజులు, చెప్పులు, టవల్స్ వంటి భద్రతా సామగ్రి ఇవ్వడం లేదు. అనేక నగరాలు, పట్టణాలలో పిఎఫ్, ఈఎస్ఐ వాటాలను చెల్లించకుండా ఏళ్లతరబడి పెండింగ్ పెడుతున్నారు. పట్టణాలు విస్తరిస్తున్నా ఆ మేరకు సిబ్బంది సంఖ్యను పెంచకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి.

మరోవైపు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి యంత్రాలు కొనుగోలు చేయమని స్థానిక సంస్థల మీద రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులతో అవస్థలు పడుతున్న ప్రజలపై పట్టణ సంస్కరణల పేరుతో భారాలు పెంచడం సరికాదు. రాజ్యాంగం స్థానిక సంస్థలకు కల్పించిన హక్కులను, స్వేచ్ఛను రాష్ట్ర ప్రభుత్వం హరిస్తున్నది.

సమ్మె కారణంగా పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాలు వంటి పౌర సౌకర్యాలకు ఆటంకం కలుగుతుంది. పట్టణాలు, నగరాల్లో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఏర్పడుతుంది. ప్రజల శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమండ్లను పరిష్కరించి, సమ్మెను విరమింపజేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి